కొన్ని శతాబ్దాలనుండి ప్రస్తుత కాలం వరకూ జ్యోతిశ్శాస్త్రంలోని అన్ని శాఖలలోనూ అద్వితీయ పాండిత్యానికీ, అసమాన ప్రజ్ఞకూ ప్రసిద్ధికెక్కిన అనేక సభల్లో అసమాన సన్మానాలు పొంది అఖండకీర్తి సార్జించినవారు పిడపర్తి వంశీయులు యీ ఆంధ్రదేశంలో. అట్టి వంశవారిలో ఒక శాఖ వారు రామచంద్రపురం తాలూకాలోని పామేశ్వరం గ్రామంలో ఉన్నారు. ఆ శాఖకు చెందినవారే పిడపర్తి సుబ్బయ్యశాస్త్రిగారు. జాతక ప్రశ్న భాగాల్లో అఖండ ప్రజ్ఞాశాలి. అట్టి మహాపండితుడు. తపశ్శాలి సభూతో న భవిష్యతి అంటే. అతిశయోక్తి కాదు.


సుమారు డెబ్బై ఎనభై సంవత్సరాలకు పూర్వం ఒకనాటి ఉదయమే సుబ్బయ్యశాస్త్రిగారు స్నానసంధ్యానుష్ఠానాలను పూర్తిచేసుకుని వారి ఇంటి అరుగుపైకూర్చొని వేదాధ్యయనం చేసుకుంటూ యజ్ఞోపవీతాన్ని వడుకుతున్నారు. రెండవ అరుగుమీద కూర్చుని వారి ప్రియశిష్యుడు శ్రీధర తాళపత్రగ్రంథాన్ని చదువుతూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. అట్టి సమయంలో తాసీల్దారుగారూ ఆ ఊరి పెద్దలు కొందరూ లోనికి రావడం చూచి శాస్త్రిగారు కలవరపడి లేచి నిలుచున్నారు.

“నమస్కారమండి శాస్త్రిగారూ! తమరు పెద్దలు. మమ్మల్ని మీరు గౌరవించడం న్యాయమా? దయచేయండి” అంటూ తాసీల్దారుగారు శాస్త్రిగారిని కూర్చోమని తాను కూడా అరుగుమీద కూర్చున్నారు. కూడా వచ్చినవారు రెండు అరుగులమీదా కూర్చున్నారు.

శాస్త్రిగారికి వారి రాకకు కారణం తెలియలేదు. “తమరు వేంచేసిన కారణం?” అన్నారు నెమ్మదిగా.

“శాస్త్రిగారూ! మహారాజాగారి దగ్గరనుండి వార్తాహరుడు నిన్న వచ్చాడు. ప్రభువులు తమ దర్శనాన్ని కోరుతున్నారు. వారి కోటలోనికి ఒకసారి దయచేయవలసిందని మిమ్మల్ని ప్రార్థించవలసినదిగా నన్ను ఆదేశించారు. మీరు ఎప్పుడు ప్రయాణానికి సిద్ధంగా ఉంటుందో చెబితే నేను పాలకీ ఏర్పాటు చేస్తాను.”

శాస్త్రిగారికి అర్థమయింది. మహారాజా వారికి జ్యోతిశ్శాస్త్రంలో చాలా ఆసక్తి కలదని వారు విన్నారు. ఒకవేళ ఏదైనా ప్రశ్న తెలుసుకోడానికిగాని, ఏదైనా జాతకం చూపడానికి గాని ఆహ్వానించి ఉంటారని అనుకున్నారు. కాని దివానుగారికిమాత్రం యీ శాస్త్రమన్న వగ మెక్కువ. ఆయన యీ శాస్త్రాన్ని, యీ శాస్త్రజ్ఞుల్ని కూడా చాలా చిన్నచూపు చూడడమే గాక ముఖస్థంగా కూడా దూషిస్తారని ప్రతీతి కొంతలోనైనా కోయిల ఉన్న విద్యకు అక్కడ చూడడం శాస్త్రిగారికి యిష్టంలేదు. సరస్వతికి తగిన గౌరవం జరగదని ఆయన అనుమానపడ్డారు. అందువలన అది నిష్ఠూరమైనా మెలగే సామెతగా వెళ్ళ



## శాస్త్రజ్ఞ

కుండా ఉండడానికే నిశ్చయించుకున్నారు.

“మన్నించాలి. నేను కోటలోనికి పోవడమెందుకు? దర్బారులో అడుగుపెట్టడానికి యోగ్యత లేనివాణ్ణి. నాకెందుకు రాజసభా ప్రవేశాలు బాబూ? క్షమించవలసినదిగా మహారాజా వారికి మనవి చేయండి,” అన్నారు శాస్త్రిగారు.

“శాస్త్రిగారూ! తమరు పొరపడుతున్నారు. మీరిక్కడే ఉండిపోయినంత మాత్రం చేత మీ పాండిత్యం, ప్రతిభా యిక్కడే ఉండిపోయాయనుకుంటున్నారా? దేశదేశాలు ప్రాకిపోయాయి. మీ ప్రతిభను విని, మీ విద్వత్తుకు ఆశ్చర్యపడి మీ దర్శనం చేసుకోవాలని ఉన్నట్టు తమున్న దర్బారులో ఒకసారి అందరియెదుటా వారి కోరికను వెలిబుచ్చారు మహారాజావారు. ఇప్పుడు ప్రభువులకు మీవలన పని ఏదైనా కావలసి ఉండవచ్చు. అది నెరవేర్చడం మనవిధి కదా శాస్త్రిగారూ!”

# సరస్వతి శాపం

అన్నారు ఠాణేదారుగారు,

"ఏమైనా... ప్రభువులకు నా ప్రణతుల నందజేసి క్షమించవలసినదిగా కోరండి" అన్నారు శాస్త్రిగారు.

ఠాణేదారుగారికి ఏమనడానికీ తోచలేదు.

"శాస్త్రిగారూ! మీయీ నిరాకరణకు కారణం మేము తెలుసుకోవచ్చునా?" అని మృదువుగా ప్రశ్నించేరు.

"బాబూ! సరస్వతికి తగిన గౌరవం ఆస్థానాలలో జరగబోదని నాకు తోస్తోంది. అది నేను సహించలేను."

ఠాణేదారుగారికి అర్థమయ్యింది. దివాన్జీగారు విశ్వగోచి పండితుల్ని ఆగౌరవపరచడం అందరకు తెలిసిన విషయమే... అరాచకీవి, అదర్శం దివాన్జీగారి సంస్థకు పారలు కప్పియంటే అసత్యమేమీ లేదు. ఆయన దర్శనార్థమై వచ్చేడి ద్రవ్యాపేక్ష గల పండితుల నతడు రొట్టు కించపరిచినా అది చెల్లేది. కాని తపస్సంపన్నులూ, కవీంద్ర గల కీర్తిమంతులూ అయిన శాస్త్రిగారి వంటి పండితులను ఆయన ఎరుగడు, శాస్త్రిగారి అనుమానానికి కూడా అవకాశ మున్నట్లు తోచింది ఠాణేదారుగారికి... మారు చెప్పలేక కొంతసేపు అవనత శిరస్కుడై.

"ఉచితం, ఇంకా ఆలోచించండి." అంటూ లేచాడు.

శాస్త్రిగారూ పెద్దలా కూడా లేచేరు.

వారు వెళ్లిన తరువాత ధైర్యాన్ని చిక్కబట్టి శ్రీధర "అయ్యా! రాజాస్థానానికి పోవడం మనకు వద్దండి" అన్నాడు.

శాస్త్రిగారు వానివైపు తీక్షణంగా చూసేరు.

"ఏమిరా శ్రీధర! ఎందువలన?"

"ఆ దివానుగారు చాలా చెడ్డవారనిపాడు కండి. మొన్న మా మేనమామ అవధానులుగారు ఎరిగి ఉంటారు. వేదసభలో అందె వేసిన చేయి లెండి. అతడు ఘనం చెప్తూంటే విని తరించవలసిందేనండి. ఆయన దివాన్జీగారి దర్శనానికి వెళ్లేడు. మహారాజావారి ఆస్థానంలో వారికేం ఏర్పాటు చేసుకుంటాడని, ఇంటివద్ద దివాన్జీగారిని కలుసుకుని ఒక పద్యం అందుకు చెప్పగానే ఆయన ఉగ్రుడై "ఏమిటి పిచ్చిగోడవ? అంతలకు పొమ్మను" అని నౌకరువైపు తిరిగి అరిచేడుట... "అల్లా ఉంటుందండి ఆయన ఆహ్వానం."

శాస్త్రిగారికి మతి కంపగడ్డలా అయింది. విద్యకు యింత అపచారం జరిగింతోనని

### జాజిపాట

నీమేను నిలువెల్ల
బంగారమే-జాజీ!
నీ మోము తళుకెల్ల
సింగారమే.

నీపలుకు ఒక ముత్తె
ముల హారమే-జాజీ!
నీ అలుక ఒక క్రొత్త
వయ్యారమే.

నీ చెలువె సరిక్రొత్త
విన్నాణమే-జాజీ!
నీచూపు నెఱవిచ్చు
పున్నాగమే.

నా మనన! నా ప్రాణ
నాయికా! జాజి
ఏమనుచు నిన్ను వ
ర్ణింతు, నా రాణీ!

నీ మేను నిలువెల్ల
బంగారమే-జాజీ!
నీ మోము తళుకెల్ల
సింగారమే.

వెడిపాటి సుబ్బరామశాస్త్రి.

చాలా బాధపడ్డారు.

"శ్రీధర! పాపం పండాలిరా నాయనా! అంతవరకూ అంతే" అన్నారు శాస్త్రిగారు.

శ్రీధర్ తన చదువులో పడ్డాడు.

## 2

"ఆ విశ్వగోచి పండితుని ఠెక్కా యెంత అహంభావం ఉంది చూసేరా ప్రభూ!" అన్నారు దివానుగారు మహారాజావారితో. దివాన్జీగారికి శాస్త్రిగారి సమాధానం అందింది. అది మహారాజావారికి విన్నవిస్తూ పై విధంగా అన్నారాయన.

"దివాన్జీ! శాస్త్రిగారిని సామాన్య పండితునిగా అనుకుంటున్నారా! జైమిని అవతారమే ఆయన" అన్నారు మహారాజావారు.

"సందేహమే లేదు ప్రభూ! ఊరూరా ఆయన ప్రతిభ వినపడుతోంది. జాతక భాగంలో నయితేనేం, ప్రశ్న భాగంలో నయితేనేం ఆయన ప్రజ్ఞ అమోఘం. నిజంగా పూర్వ మహర్షుల కోవకు చెందినవారాయన" అన్నారు కవిగారు.

"నాలుగు గీతలు గీకగలిగినవాడల్లా జాతకం చెబుతానని బయల్దేరే యీ రోజుల్లో ఆ విద్యకు తగిన గౌరవం లభించడం చాలా కష్టం."

మహారాజావారికి శాస్త్రిగారి యందున్న గౌరవ ప్రపత్తులు అసమానమైనవని గ్రహించేరు దివానుగారు. మౌనంగా కొంతసేపు ఊరుకున్నారు.

"ఆయన విద్యకు తగిన మర్యాద లభిస్తుందని వారికి తెలియజేసి సగౌరవంగా వారి నిక్కడకు తోడితేవలసిందిగా ఠాణేదారుకు కబురుచేయండి." అన్నారు మహారాజావారు.

"చిత్తం" అన్నారు దివానుగారు. కాని ఆయనకు యిష్టంలేదు. ఈ శ్రోత్రియ బ్రాహ్మణున కింత గౌరవమివ్వడమా అని ఆయన వ్యథ.

"కాని... ప్రభువులకు నాదొక మనవి. శాస్త్రానికి తగిన గౌరవమివ్వవలసినదే. కాని ప్రభూ! శాస్త్రం తెలిసినవారు వేలకు వేలున్నారు. వారందరూ ఆ గౌరవానికి అర్హులేనా ప్రభూ!"

"అదేమి దివాన్జీ! సుబ్బయ్యశాస్త్రిగారిని యితర పండితులతో జమ చేస్తున్నారే! పొరపాటు... ఆయన శాస్త్రం తెలుసుకున్నవారూ పండితులూ కాదు. ఆయనే శాస్త్రం. శాస్త్రం ఎంత గౌరవానికి అర్హత గలిగి ఉందో అంత గౌరవానికి ఆయన అర్హులు."

దివాన్జీగారికి మరి రుచించలేదు.

"సరే ప్రభూ! అట్లే సందేశం పంపిస్తాను. ఒక్క మనవి నాది అనుగ్రహించండి. ఆయన విద్య నొకసారి పరీక్ష చెయ్యాలనిపిస్తోంది. బంగారాన్ని గీటురాయిమీద రాస్తేకదా దాని గొప్పతనం తెలిసేది...... అనుమతించండి."

మహారాజావారు నిర్ఘాంతపోయేరు. దివానుగారివైపు ఆశ్చర్యంగా చూసేరు.

కవిగారు చాలా కంగారుగా అన్నారు.

"అపచారం ప్రభూ! అటువంటి పని తలపెట్టడం కొరివితో తల గోక్కోడమే"

"ఏమి? అందులో దోషమేముంది? మన పరీక్షకు నిలబడితే బహుమానంగా సత్కరిద్దాం వారిని" అన్నారు దివానుగారు. మహారాజావారు మౌనంగా ఉండటం అనువుగా తీసుకుని.

"దివాన్జీ! విద్యతో చెలగాటం పనికాదు. మూర్తీభవించిన జ్యోతిశ్శాస్త్రమాయన. కొంచెం నిదానంగా మంచిచెడ్డలు ఆలోచించి ముందుకు వెళ్ళండి" అన్నాడు కవిగారు.

"కవిగారి అభిప్రాయమేమిటో?" అన్నారు దివాన్జీ.

"నా అభిప్రాయం మీరు తలపెట్టిన కార్యం విషాదాంతమవుతుందని."

"ఏమి? పరీక్షకు నిలిచి శాస్త్రిగారు సత్కారాల నందుకోలేరా?" అన్నారు దివానుగారు కోపంగా.

కవిగారికిది సహించరానిదయింది.

"ప్రభువులు మన్నించాలి. సత్కారాల కాశించిన వారైతే శాస్త్రిగారు ఎప్పుడో మహారాజావారి సత్కారాలనందుకుని ఉండేవారు. వారికవి అవసరం లేవు, అదిన్నీ కాక శాస్త్రిగారి అనుమానానికి కారణం కూడా యిప్పుడు నాకు అర్థమయింది. మహారాజావారు యువరాజావారి జాతకం చూపించడానికి శాస్త్రిగార్ని పిలిపిస్తున్నారు. ఇటి సమయంలో వారిని సగౌరవంగా ఆహ్వానించి సగౌరవంగా సాగనంపడమే అందరికీ శ్రేయస్కరం నాకు తోచిందిమనవిచేసెను. ఆ తర్వాత ప్రభువుల చిత్తం." అని మౌనం వహించారు.

మహారాజావారు ఏమీ అనలేక ఊరుకున్నారు. దివాన్జీ రు యీ అవకాశం చూసుకుని,

"ప్రభూ! ఆయన గౌరవ మర్యాదలకేమీ లోటు రానివ్వను ఆ స్థానానికి అప్రతిష్ఠ తెచ్చేటంత అవివేకిని కాను. కాని ప్రభువులే శాస్త్రిగారి ప్రతిభను పొగుడుతూ ఉంటే నాకు కూడా వారి పాండిత్యాన్ని తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది ప్రభూ! తమరు అనుమతించాలి"

మహారాజావారికి ఎటు చెప్పడానికీ తోచలేదు.

"దివాన్జీ! బాధ్యతంతా మీదే...అయినా ఆయన్ని పరీక్షించదలుచుంటే...ఎల్లా చెయ్యదలచుకున్నారో తెలియచేయండి."

"ప్రభువులు మన్నించాలి. ఇంకా నేనేమీ ఆలోచించలేదు. కాని తమకు త్వరలో విన్నవించుకుంటూ..." అన్నారు దివాన్జీ.

కవిగారికిప్పుడు విషాద పరిణామానికి దారితీస్తుందని తోచింది.

"ప్రభువులు సెలవిప్పిస్తే రేపు పునర్దర్శనం చేసుకుంటాను" అన్నారు కవిగారు.

సరేనన్నారు మహారాజావారు. ఆ తర్వాత ఒక గంటసేపు మహారాజావారూ దివానుగారూ మాట్లాడుకున్న తర్వాత దివానుగారు వారింటికి వెళ్ళిపోయేరు.

## 3

మహారాజావారి ఆహ్వానాన్ని ఏంచేతగాని కాదనలేకపోయేరు శాస్త్రిగారు. తాసీల్దారుగారు తగిన మర్యాదలతో సగౌరవంగా పాలకీపై రాజధానికి తీసుకువచ్చేరు శాస్త్రిగారిని. కోటలోనూ ఆస్థానంలోనూ కూడా అఖండమైన గౌరవం చూపించేరు శాస్త్రిగారికి...దర్బారు ముగిసిన అనంతరం దివానుగారు శాస్త్రిగారిని కలుసుకొని

"నమస్కారం శాస్త్రిగార్లకు...మహారాజావారు తమతో అంతరంగికంగా మాట్లాడాలని కోరుతున్నారు. తమరు అభ్యంతర మందిరానికి ఒకసారి దయచేయాలి" అని సవినయంగా మనవి చేసేరు.

ఈ గౌరవానికి చాలా ఆశ్చర్యపోయేరు శాస్త్రిగారు. తను అపోహపడ్డందుకు చాలా విచారించేరు. దివాన్జీగారితో కలిసి సేవకులు ముందు దారి చూపుతూండగా అభ్యంతర మందిరంలోనికి ప్రవేశించేరు. ఆ మందిరంలోని ఉన్నతాసనాలు తీసివేయబడ్డాయి. ఒకే ఒక రత్నకంబళి పరిచి ఉంది. దానిపై కూర్చుని ఉన్నారు మహారాజావారు. శాస్త్రిగార్ని చూచి లేచి నిల్చుని నమస్కరించి లోనికి ఆహ్వానించేరు, శాస్త్రిగారు కూడా ఉచితరీతిని ఆశీర్వదించి దివానుగారితోపాటు ఆ రత్నకంబళి మీదనే ఆసీనులయ్యేరు. అర్ధఘడియసేపు సంభాషణ ముగ్గురికీ మధ్య చాలా సరసంగా నడిచిపోయింది. ఆ తర్వాత దివానుగారు మహారాజాగారివైపు చూసి వారి ఆజ్ఞ తెలుసుకుని యీ క్రింది విధంగా ఉపక్రమించేరు.

"శాస్త్రిగారూ! మీరు వేదమూర్తులూ, తేజోమూర్తులూ, మూర్తీభవించిన శాస్త్రమేనని మా ప్రభువులు ఎప్పుడూ అంటూంటారు. తమ ప్రజ్ఞ వినడమే కాని తమ దర్శన భాగ్యం నాకెప్పుడూ కలగలేదు. మహారాజాగారు కూడా మిమ్ముల నెప్పుడూ ముఖతః పరిచయం చేసుకోలేదనుకుంటాను.."

"దివాన్జీగారూ! తమరు అనవసరంగా నన్ను చాలా గౌరవిస్తున్నారు. మన్నించమని ప్రార్థన...తమరు నాకు చూపిన గౌరవానికి నేను అర్హుణ్ని కాను...నేను అనుమానాన్ని వెలిబుచ్చినందుకు ప్రభువులు నాకు సరిగానే బుద్ధిచెప్పేరు..." అన్నారు శాస్త్రిగారు.

"తప్పు తప్పు శాస్త్రిగారూ. మీరల్లా అనకండి. తమ పాండిత్యానికి తగిన గౌరవం మేమివ్వలేకపోయినందుకు యింకా చింతిస్తున్నాం. అదల్లా ఉంచండి. తమర్ని మహారాజావారు ఒక విషయం తెలుసుకుందుకు పిలిపించేరు."

"సెలవీయండి"

దివానుగారు వారి కోటుజేబులోనుంచి ఒక కాగితం తీసేరు. అందుపై ఒక జాతకచక్రం వ్రాసివుంది. కొలువున్న ఉద్యోగులలా గ్రహనక్షత్రాలూ నగరా అన్నీ కూడా



'ముందు తమరు దయచెయ్యండి"

"అబ్బె...ముందు తమరు పదండి...పెద్దలు"

అంగుళాల్లో వ్రాసివున్నాయి. దివానుగారు ఆ జాతకచక్రం శాస్త్రిగారికిచ్చి:


"ఈ జాతకవిమర్శనం భవిష్యత్తులో ఎల్లావుంటుందో కొంచెం మనవిచెయ్యండి" అన్నారు.

మహారాజావారు దివానువైపు నవ్వుతూ చూస్తున్నారు.

శాస్త్రిగారు జాతకాన్ని చూశారు, కళ్ళు

# సరస్వతి శాపం

పెద్దవిచేసి మళ్ళీ చూశారు. చాలా ఆశ్చర్యపోయేరు. ముఖంలో అనుమానం ప్రవేశించింది. వెంటనే కోపంగా మారింది. ముఖం కందగడ్డలా అయింది.



PHY-5C-TEL

మహారాజా ఇది చూసి కొంచెం చకితులయ్యారు. కాని దివాన్జీ తన తెలివికి లోలోపల మురిసిపోతూ ఇదేమీ గమనించలేదు.

"మౌనం వహించేరు? సెలవియ్యండి"

"చెప్పమన్నారా?" అన్నారు శాస్త్రిగారు. మేఘం ఉరిమినట్లుంది ఆ మాట. దివానుగారు తెల్లబోయేరు. జాతకచక్రాన్ని దివానుగారి ముందుకు విసిరి ఇట్లా అన్నారు శాస్త్రిగారు.

"చెప్తున్నాను... ఈ జాతకునికి గడ్డి తినే యోగం కాని అన్నంతినే యోగం లేదు. తెలుసుకోండి... ప్రభువులు మన్నిస్తే ఒక్క విషయం చెబుతాను. దివాన్జీ చేసిన యీ పండితావమానం సహించరానిది. శాస్త్రానికే యిది తీరని అపచారం. నా విద్యను పరీక్ష చేయడానికి ఆయన కాదు ఆయనను పుట్టించిన బ్రహ్మదిగి రావాలని తెలుసుకోవలసివుంది ప్రభువులు. ఆ జాతకం ఒక కోడెదూడ పుట్టిన సమయానికి గ్రహకూటమిని తెలియజేస్తోంది. మానవశిశువు ఆ గ్రహకూటమి సమయంలో ఎన్నడూ జన్మించడు... ఇంతకూ ప్రభువులు నా విద్యను సగౌరవంగా ఆదరిస్తారని నామీ యిచ్చిన మాటనే నమ్మి దర్బారుకి వచ్చేను. వచ్చినందుకు తగిన గౌరవమే జరిగింది... దివాన్జీ! పండితులతో చెలగాటం మనికి రాదయ్యా నీకు... విద్వాంసులూ, పండితులూ అంటే నీదగ్గరకు ద్రవ్యాపేక్షతో చేరిన బ్రాహ్మణులను కొంటున్నావయ్యా! మహాపండితుల్ని, శాస్త్రజ్ఞుల్ని కూలంకషంగా తెలుసుకున్న మహానియుల్ని నువ్వు ఎరుగవు. వారిని పరీక్షించడానికి నీ తాహతు ఏమయ్యా! నీకూ వారికీమధ్య హస్తిమశకాంతరం ఉందని గుర్తుంచుకో... ఇంతకీ నువ్వు చేసిన అపచారం సహించరానిదయ్యా... మా సరస్వతి చాలా దుఃఖపడుతోంది. నా ముఖతః నిన్ను శపిస్తోంది... నిశ్చయం నీతోనే వరయ్యా!... ముందుకైనా బుద్ధికలిగి ఉండు...

"ప్రభూ! ఈ బ్రాహ్మణుని మన్నించండి... మా సరస్వతి మిమ్ముకూడా దోషిగానే నిర్ణయిస్తోంది. ఇందులో మీ ప్రోత్సాహం లేకపోయినా మహారాజుగా దీనిని వారించలేకపోయినందుకు మీరు దండనార్హులని ఆమె తీర్పు... మీరు యువరాజుగారి జాతకం చూపడానికి నన్ను పిలిపించి ఉన్నారు. అవని కాలేదు. ఆ మహారాజు కోడెదూడ జాతకం నా చేతికి వచ్చింది. ప్రభూ!... మీ యువరాజువారు జీవించి ఉన్న కాలంలో నే రాజ్యం మాసిపోతుందండి... ఆఖరి రోజుల్లో ప్రభూ! వారూ గడ్డి కరవాలిసిందే... యిది సరస్వతి శాపవాక్కు ప్రభూ!... సెలవు ప్రభూ... పునర్దర్శనం వలదండి... సెలవు" అంటూ నిష్క్రమించేరు.

మహారాజావారూ దివానుగారూ నిశ్చబ్దుల అల్లాగే ఉండిపోయేరు. ★